## చట్టం సాహితీ లోకం
95814 19999

### ఉగాది



భారతీయ సంస్కృతి సంప్రదాయాల మూలాలు,
ప్రతి అంశానికి తెలియజేస్తాయి అర్థాలు,పరమార్థాలు!

నేటి తెలుగు సంవత్సర నామం 'పరాభవం',
పరాభవం కాదు అవమానం,
విజయశిఖరానికి అది సోపానం,
అదే కదా అందులోని అర్థం పరమార్థం!

సామాన్యులకే కాదు,
అసమాన్యులకు సైతం తప్పదు పరాభవం,
అందులో కుంగిపోయేవారు కొందరు,
పగతో రగిలిపోయేవారు మరికొందరు!

ప్రతికూల భావనలతో
లోకానికి కంటంకంగా మారేవారు కొందరైతే,
అవమానాన్ని ఆయుధంగా మలుచుకొని,
ఉన్నతిని.సాధించేవారు మరికొందరు!

దక్షయజ్ఞంలో దక్షుడు,
రామాయణంలో సూర్పనఖ,
మహాభారతంలో సైంధవుడు,శిశుపాలుడు,
మయసభలో సుయోధనుడు,
పరాభావాన్ని ప్రతీకారంగా భావించారు,
తమకు తామే పతనాన్ని కొనితెచ్చుకొన్నారు!

అవమానాలను అస్త్రాలుగా,
పరాభవాలను సానుకూలంగా,
స్థితప్రజ్ఞతో,అకుంఠిత దీక్షతో,
అత్యున్నత లక్ష్యాలను అందుకోవాలని,
బోధిస్తున్నది, బాటలు చూపిస్తున్నది
'పరాభవ నామ సంవత్సరం'!

'పరాభవ' నామ ఉగాది శుభాకాంక్షలతో

వెంకటేశ్వర్లు కొక్కంటి,
తెలుగు ఉపాధ్యాయులు,
ఏ.పి.మోడల్ స్కూల్,
దుత్తలూరు, నెల్లూరు జిల్లా.

--------------

## చట్టం సాహితీ లోకం
95814 19999

### ఉత్తేజం అందించే ఉగాది




ఆకులన్ని రాల్చి
లేత చిగురు తొడిగి
కొమ్మలన్ని కొత్తదనంతో
కోకిలమ్మకు స్వాగతం పలుకుతూ
కోకిల గాన మాధుర్యం
ప్రకృతి సౌందర్యం
పాడి పంటలతో రైతుకు ఆనందం
కష్టాలు దూరమై
సంతోష క్షణాలను అల్లుకుని
ఇంటిల్లిపాది ఆహ్లాదంగా జరుపుకునే
పండుగ ఉగాది
కష్టాలను కన్నీళ్లను
మరిపించి మురిపించే
సాంప్రదాయ సంబరాల
అచ్చతెలుగు పండుగ ఉగాది
ప్రతి ఒక్కరు తెలుసుకోవాలి
పండుగల ఇతివృత్తాలు
మన పూర్వీకుల తత్వాలు
అవి ఆరోగ్యానికి సూత్రాలు
మానసిక ఉల్లాసానికి సాక్షాలు
ఈ ఉగాది పర్వదినం
ఉత్తేజం అందించే సుదినం
బచ్చాలతో కోలాహలం
ఉగాది పచ్చడిలో ఉంది అమృతం
తెలుసుకోవాలి ఆ రహస్యం
వగరు తీపి- కష్టం సుఖం
చేదూ పులుపు-బాదా విచారం
ఉప్పు కారం-కోపం తాపం
మనిషి జీవితంలో జరిగే కాలచక్రం
ఇది జీవిత సత్యం
తెలుగు సంవత్సర ఉగాది
కొత్త ఆశలకు పునాది
మన రాశి ఫలాలు
చేరుకునే లక్ష్యాలు
అందరి జీవితాలలో వెలుగు నింపాలి
శ్రీ పరాభవ నామ
ఉగాది వసంతం

కవి రచయిత
గుర్రం జాషువా సాహిత్య
పురస్కార గ్రహీత
నక్క కుమారస్వామి
వంగపహడ్ -హన్మకొండ

## చట్టం సాహితీ లోకం
95814 19999

### తోడు - నీడ



( వెన్నెల జల్లులు)
ప్రగతి కోసము కావాలి తోడు నీడ,

ప్రతీ ఒక్కరు ఉండాలి నందము తోడ,

అస్థిర జీవన మందున కావాలి గమ్యము,


అప్పుడే జీవిత మగును బహు రమ్యము,

పరిణయ మన్నది పరిణతి చెందిన పవిత్రబంధము!!

డాక్టర్ కురవి వేంకట కృష్ణ శాస్త్రి, చెన్నై

## చట్టం సాహితీ లోకం
95814 19999

### అంతర్యామికి నా అక్షరాంజలులు



సాహిత్యమే శ్వాసగా
సాహితీ సభలలో పాల్గొంటు
సరస్వతీ మాత మానస పుత్రుడివై
శతావధాన, అష్టావధానలలో పాల్గొని
మహిళలే
ఆకాశంలో సగం అన్నిటా వారే
మనుగడకాధారమని
'విశిష్ట తెలుగు మహిళలు' అనే పుస్తకం
భారత దేశ దశా దిశా మార్చి
వసుదైకానికే పరిపాలనలో
మార్గదర్శకుడైన
మన ప్రియతమ ప్రధాని గురించి
'నవతరం నేత నరేంద్రమోడీ 'అనే రచన ద్వారా
'జ్యోతిర్మయి: అనే ఆధ్యాత్మిక వ్యాసాలతో
తెలుగు భాషా ప్రేమికుల మదిని నిలిచి
అభినవ వ్యాసుడై మహాభారత పాత్రలను
గ్రంథ రూపంలో వివరించి
సుమారు రెండు వేల పుస్తక సమీక్షలు చేసి
కుర్తాళం పీఠాధిపతి
శ్రీ శ్రీ శ్రీ సిద్ధేశ్వరానంద భారతీ స్వామి
వారిచే సత్కరించబడి
కవి సమ్మేళనంలలో
క్విజ్ పోటీలను నిర్వహిస్తు
సాహితీవేత్తగా ,రచయితగా నిరంతరం
సాహిత్యమే శ్వాసయైన
భారతీయ విద్యాలయ కళాశాల లో
మీతో ముప్పది ఐదు సంవత్సరాలు కలసి
పనిచేసిన నన్ను
రసాయనం జోడించు
ప్రసాదు నీవు వ్రాయగలవని ప్రోత్సహించిన
నా సాహితీ జీవితానికి ప్రేరణ మీరే
మీరు పురస్కారాలకేకాదు
రాష్ట్ర పురస్కారం 'కళారత్న'కే వన్నె తెచ్చిన
సరస్వతీమాత మానసపుత్రులు
డాక్టర్ దామెర వేంకట సూర్యారావు గారు
మీకివే నే అందిస్తున్న అక్షర కుసుమాలు..!!

( మిత్రులు డాక్టర్ సూర్యారావు గారికి రాష్ట్రపురస్కారం కళారత్న వచ్చిన సందర్భంగా వ్రాసినది.

కవిమిత్ర, సాహిత్యరత్న
అయ్యలసోమయాజుల ప్రసాద్
విశ్రాంత రసాయనశాస్త్ర ఆచార్యులు
విశాఖపట్నం.

## చట్టం సాహితీ లోకం
95814 19999

### మోసం


మోసం స్వార్థం
పగ ప్రతీకారం
దగ దౌర్జన్యం
ఈర్ష్య ద్వేషం
కన్ను తెరవక ముందే
రక్తం లోనే లక్షణం
కాకి...కాకి.....కాకి అరుపులు అని
కసురుకునే మనకు
కబురు అందిస్తుంది
కోకిలమ్మ రాగాలతో
ఉబ్బితబ్బిబ్బయి పోయే మనకు దాని
మోసం అర్థం కావడం కష్టం
అందరికి కోకిలమ్మ అంటే ఇష్టం
కాకికు కలిగిస్తుంది నష్టం
కాకి గుడ్లను నేలపాలు చేసి
తన గుడ్లనే కాకి గుడ్లుగా నమ్మించి
భ్రమింపజేసే చాతుర్యం
కోకిల పిల్లలు గుడ్లనుండి రాగానే
కాకి గుడ్లపై దాడి
ఇదే లోకం నాడీ
మోసం చేసేది ఎవరు ?
మోస పోయేది ఎవరు?
ఏమి ఆశించని నిస్వార్థ సేవకులు ఎవరు
ప్రపంచ మంతా రసాయన శాల
ఇది బోధించని పాఠశాల
మనమే తెలుసుకుంటే పర్ణశాల
లేదంటే అంతా అయోమయ కళాశాల

డాక్టర్. ఎస్. విజయ భాస్కర్.,
సైదాబాద్, హైదరాబాద్



## చట్టం సాహితీ లోకం
95814 19999

### కోయిల కూయాగ




పాడవే పాడవే ఓ కోయిలా
హృదయాల్లో ప్రేమ చిగురించ గా కొత్త వసంతం స్వాగతించ గా షడ్రుచుల ఉగాది పచ్చడి ని
అందరూ ఆరగించ గా కొత్త వసంతం లో కోరికలు ఫలించ గా శ్రీ పరాభవ నామ వసంతం లో ఇలలో వెలుగులు నిండగా
చిలుకా గోరింకలు సందడి చేయగా నవ ధాన్యాలు గోదాములు చేరగా ఉగాది పచ్చడి జీవితం అర్థం తెలుపగా పంచాంగ శ్రవణం పరమాన్న భోజనం జమ్మిచెట్టు దర్శనం శు భం పలుక గా పెద్ద వారి ఆశీస్సులు మెండుగా నిండుగా పొందగా కొత్త బట్టలు ధరించగా శక్తి మాతా శనిని దూరం చేయగా జనం అంతా జరుపుకోవాలి తెలుగు వారి కొత్త వసంతం పండగ ...

డి చాంద్ బాషా రచయిత

## చట్టం సాహితీ లోకం
95814 19999

### ఎత్తుకున్నా... (ఎత్తులచిట్టా)



పాపను ఎత్తుకున్నా ---
ప్రీతి పరిమళం పసిడి క్షణాలై ప్రవహించింది,
చిన్న చేతుల్లో చిరునవ్వులు చిలకరిస్తే
మనసు మృదువై మల్లెలా మొగ్గ తొడిగింది.

పాటను ఎత్తుకున్నా ---
పదాలు పల్లవిగా పరవశించగా,
రాగాల రెక్కలపై ఆత్మ ఎగిరి
ఆనంద గగనంలో ఆడిపాడి విరిసింది.

బరువును ఎత్తుకున్నా ---
భుజాలపై భారమై నిలిచినా,
ధైర్యం అండగా నిలబడింది,
జీవితం జయగీతం ఆలపించింది.

బాధ్యతను ఎత్తుకున్నా ---
బాటలో వెలుగులు దీపాలై వెలిగాయి,
నమ్మకం నడిపే ప్రతి అడుగులో
నిలకడ నిండిన గమ్యం చేరువైంది.


సమస్యను ఎత్తుకున్నా ---
సంకల్పం శక్తిగా మారింది,
అడ్డంకులన్నీ దారులయ్యాయి,
విజయం తలుపులు తట్టింది.

తలను ఎత్తుకున్నా ---
గర్వం వదిలింది, గౌరవం పెరిగింది,
నిజాయితీ నీడగా నిలిచింది
మనిషితనం మహిమగా మెరిసింది.

ఎత్తుకోవడం అన్నది ---
భారమూ కాదు, భావమూ కాదు... అది జీవనయాత్ర,
ఎత్తుకున్నదే మనల్ని ఎత్తుతుంది ---
మనసు ఎత్తితేనే మనిషి మహోన్నతుడవుతాడు.

గుండ్లపల్లి రాజేంద్రప్రసాద్, భాగ్యనగరం

- - - - - - --



## చట్టం సాహితీ లోకం
95814 19999

### పరాభవ నామ సంవత్సరం - ఉగాది శోభ




ఆటవెలది పద్యాలు

1)
క్రొత్త వత్సరమ్ము క్రొత్తయాశలు దీర్చ
పరుగులిడుచు వచ్చె నురుకు లెత్తి
చెలిమి జేసి తాను చింతలు తీర్చుచు
శుభములొసగ మనకు సుందరముగ!

2)
వరము లొసగతాను వచ్చె పరాభవ
వత్సరమ్ము జూడ భవ్యముగను
మంచిగాను దీర్చు మన యాశలన్నియు.
స్వాగతించవోయి సంబరముగ!

3)
భయము వదిలిపెట్టు భాగ్యమివ్వ గలదు
వత్సరమ్ము మనకు వత్స నిలన
పుణ్యకార్యములను పుష్కలముగ జేసి
జయములొందవోయి జగతిలోన!

4)
బ్రహ్మవరులు జేయు పంచాంగ శ్రవణమ్ము
కోయిలమ్మ కూయు కుహు పాటలె జూడు
కవుల గోష్ఠులెల్ల గాంచి తరించగా
నవ్య వత్సరమ్ము నడిచివచ్చె!

కంద పద్యాలు

5)
తెలుగిళ్లల్లోన జరుగు
తొలి సంబరమిది, యుగాదితో మొదలవ్వున్.
కలిసియు నతివలు సేతురు
కలిపియు, నారు రుచులున్న ఘన పచ్చడినిన్!

6)
ఆదాయము, వ్యయ, కందా
యాది ఫలములను దెలుపును
యభిరూపుండున్.
వేదాలు చదువుచు నొసగు
వేదాశీర్వచనములను వేద విదులుగా!

సాలు = సంవత్సరము
భవ్యము = శుభము, క్షేమము
అభిరూపుండు = పండితుడు

తెలికిచెర్ల రాజ కృష్ణ కామేశ్వర రావు
రిటైర్డ్ సాఫ్ట్వేర్ ఇంజనీర్,
భారతీయ అంతరిక్ష పరిశోధనా సంస్థ, ఇస్రో,
షార్, శ్రీహరికోట, సూళ్లూరుపేట, తిరుపతి జిల్లా



## చట్టం సాహితీ లోకం
95814 19999

### వేగిరమె రమ్ము వేసంగి లక్ష్మీ :



వర్షమున కొకసారితనసఖి వసంత మొస్తుందని
పరాభవ లక్ష్మీ జనుల పరితాపములు తీర్చు నని
ఆమని ప్రకృతికాంతతో పరవశముచెంది
పరితపించె పరిపరి విధముల స్వాగతమిడాలని
తమతమ నెలవుల తప్పక జనులు జీవించాలని..
వేసంగిలక్ష్మికి చెప్పిజగతిజనుల వెతలుబాపాలని..
అష్టలక్ష్ములుభువికి చేరుశుభతరుణమిదియని
ఉగాది సర్వజనులకుశుభముల రహదారి కావాలని
ఉర్వి జనులులెల్ల ఉన్నత భావాలతో జీవించాలని.
ఉత్పన్నమౌతున్న ఉద్వేగాలనదుపులో ఉంచాలని.
షడ్రుచుల సమ్మేళనమైనది ప్రకృతి ప్రసాదం
సమస్త మానవాళికి నిజ జీవిత సత్యం నేర్పునది
కష్ట సుఖములను సమముగా చూడమంటున్నది
పరిశుద్ధమైన మనసుతో ఆత్మని వేదనతోడ
బుధులు భూసురులు పంచాంగ శ్రవణముతోడ

పితృదేవతలఆశీస్సులుగైకొనుతరుణముఉగాది.
శ్రీపరాభవ నామమై శుభగురువారమరుదెంచావు
శ్రీ సద్గురువులకు చెప్పి సౌమ్యముగా నుండుము
సర్వులకు శుభములనిమ్ము సంకటహరణి నీవై
విపత్తులు వింత వింతరోగాలురూపుమాపుటకై
అగ్ర రాజ్యల మధ్య అహమును తొలగించుటకై
దేశాల మధ్య సద్భావనను సఖ్యతనుపెంచుటకై
శ్రీ పరాభవ నామవేసంగిలక్ష్మీవేగిరమున రమ్ము.

మిత్రులకు ఆత్మజులకు మా హృదయ పూర్వక ఉగాది శుభాకాంక్షలు.

డాక్టర్ కవికోకిల కొఠారి వెంకటరత్నం.
కవి రచయిత,
విశ్రాంత ఉపాధ్యాయులు
వి. కోట.
చిత్తూరు జిల్లా.
9000169823.

